


మోగిన బడిగంటలు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -90 శుక్రవారం 13 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -6 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# మృత్యు విహంగం

## 242 మంది దుర్మరణం

## అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం



- టేకాఫ్ తర్వాత ఐదు నిమిషాలకే దుర్ఘటన
- మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- విమానంలో 61 మంది విదేశీయులు.. 169 మంది భారతీయులు..
- ఇద్దరు పైలెట్లు పది మంది కేబిన్ సిబ్బంది వి
- మాన దుర్ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..
- యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలకు ఆదేశం..
- ఆస్పత్రుల్లో బాధితులకు హోంమంత్రి అమిత్ షా పరామర్శ

2 లో



గాంధీనగర్**జూన్12(జర్నలిస్ట్ వార్త):**
మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి



## మృత్యుంజయుడు రమేష్



గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ

## మృతి చెందినట్లు ప్రకటన

ఆగస్ట్ 2016 నుంచి సెప్టెంబర్ 2021 వరకు
గుజరాత్ సీఎంగా బాధ్యతలు
సంక్షేమ పథకాలతో పాలనలో తనదైన ముద్ర



## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు
# ఆరుగురు రైతులుమృతి

- గాదిగూడ మండలం పిప్పిరిలో నలుగురు మృతి, 10 మందికి తీవ్ర గాయాలు
- బేల మండలంలో వేర్వేరు చోట్ల ఇద్దరు మహిళా రైతులు మృతి
- ఉట్నూర్ మండలం కుమ్మరితాండలో ముగ్గురు రైతులకు గాయాలు
- పొలం పనుల్లో నిమగ్నమైన రైతులపై విరుచుకుపడ్డ పిడుగులు


2లో.

## తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

: 36 మంది అధికారులకు కొత్త పోస్టింగ్‌లు

- హైదరాబాద్ కొత్త కలెక్టర్‌గా హరిచందన దాసరి నియామకం
- పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ జిల్లాల కలెక్టర్ల మార్పు
- కీలక శాఖలకు నూతన సారథులు, తక్షణమే బాధ్యతలు చేపట్టాలని ఆదేశం



2లో.

## జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రుల మార్పు



హైదరాబాద్: **జూన్12(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్రంలో జిల్లా ఇంఛార్జి మంత్రులను తెలంగాణ ప్రభుత్వం మార్పు చేసింది. ఈ మేరకు సీఎస్ కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇంఛార్జి మంత్రులు ఆయా జిల్లాల్లోని ప్రజాపాలనా కార్యక్రమాల అమలును సమీక్షిస్తారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


2లో.

## కాంగ్రెస్ చెప్పిన 'మార్పు' ఇదేనా?

: హరీశ్ రావు

- గ్రామ పంచాయతీలకు 16 నెలలుగా నిధులు అందడం లేదన్న హరీశ్ రావు
- నిధుల కేటాయింపుల్లో ప్రభుత్వం విఫలమయిందని మండిపాటు
- బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని వ్యాఖ్య


2లో.

# మృత్యు విహంగం

గాంధీనగర్,**జూన్12(జర్నలిస్ట్ వార్త):** మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలిపోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్‌ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు





నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది. కొద్ది సేపటికే ఆ ఎయిర్ క్రాఫ్ట్ నుంచి ఏటీసీకి మేడేకాల్ (అత్యవసర కాల్) వచ్చిందని వెల్లడించింది. ఆ తర్వాత కూలిపోయినట్లు పేర్కొంది. ఈ ప్రమాదంపై సమాచారం కోసం హాట్‌లైన్ నెంబర్ 1800 5691 444 ఏర్పాటు- చేసినట్లు- తెలిపింది. తమ సామాజిక మాధ్యమం, ఎయిర్‌ఇండియా వెబ్‌సైట్‌లో కూడా ప్రమాద వివరాలు, అప్‌డేట్లు- ఉంటాయని పేర్కొంది. ప్రమాదం జరిగిన వెంటనే తదుపరి ప్రకటన వెలువడే వరకు అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ఫ్లైట్ ఆపరేషన్స్‌ను సస్పెండ్ చేశారు.

-----

## మోడీ దిగ్భ్రాంతి

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే ప్రమాదంపై ఆరా తీశారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని.. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యల వేగవంతం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు వివరాలను తనకు అప్‌డేట్ చేయాలని కేంద్రమంత్రిని ఆదేశించారు. అటు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ ప్రధాని ఫోన్‌లో మాట్లాడారు. వెంటనే అహ్మదాబాద్ వెళ్లి పరిస్థితిని సమీక్షించాలని రామ్మోహన్ నాయుడు, అమిత్ షాకు ప్రధాని సూచించారు. విమాన ప్రమాదంపై దర్యాప్తు చేయనున్నట్లు పౌరవిమానయాన శాఖ వర్గాలు వెల్లడించాయి. అటు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) రంగంలోకి దిగింది. ఏఏఐబీ డీజీ, ఇతర అధికారులు ఘటనాస్థలానికి బయల్దేరారు. ప్రమాదానికి గల కారణాలపై వారు సమీక్ష చేపట్టనున్నారు.



## మృత్యుంజయుడు రమేష్

అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 242మందిలో ఒకే ఒక్కడు మృత్యుంజయుడిగా నిలిచాడు. 11 %ూ% సీటులో ప్రయాణిస్తున్న బ్రిటన్ కు చెందిన రమేష్ విశ్వాశ్ కుమార్(38) ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రమాదం నుంచి బయటపడి రమేష్ నడుచుకుంటూ వస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ప్రస్తుతం రమేష్ కు తీవ్రగాయాలు కావడంతో చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించామని అహ్మదాబాద్ పోలీస్ కమిషనర్ జిఎస్ మాలిక్ తెలిపారు. రమేష్ విశ్వాశ్ కుమార్ బంధువుల కోసం వెతుకుతున్నాడు. అతను ఘోర ప్రమాదం నుంచి బయటపడ్డాడు. టేకాఫ్ అయిన 30 సెకన్ల తరువాత పెద్దశబ్దం వచ్చి %ొ% ఆతరువాత విమానం కూలిపోయిందని చెప్పాడు. ఇదంతా క్షణాల్లో జరిగిందని వివరించాడు. రమేష్ కు ఛాతీ%ొ% పాదాలు.. కండ్లపై గాయాలయ్యాయి.

## గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ మృతి చెందినట్లు ప్రకటన



గుజరాత్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత విజయ్ రూపానీ (68) గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో కన్నుమూశారు. ఈ విషయాన్ని అధికారులు ధృవీకరించారు. ఆయన ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా విమానం %ూ×%171, అహ్మదాబాద్ నుంచి లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి బయలుదేరిన కొద్దిసేపటికే కూలిపోయింది. ప్రమాద సమయంలో రూపానీ విమానంలోని బిజినెస్ క్లాస్ సీటు 2డిలో కూర్చున్నట్లు తెలుస్తోంది.

విజయ్ రూపానీ ఆగస్టు 2016 నుంచి సెప్టెంబర్ 2021 వరకు గుజరాత్ 16వ ముఖ్యమంత్రిగా విశేష సేవలందించారు. తన ప్రశాంత స్వభావం, దృఢమైన పరిపాలనా శైలితో పేరుపొందిన ఆయన, రాష్ట్ర పారిశ్రామిక వృద్ధి, కోవిడ్ అనంతర పరిస్థితుల నుంచి కోలుకుంటున్న కీలక సమయంలో గుజరాత్‌ను సమర్థవంతంగా నడిపించారు. ఆయన పాలనలో పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమ పథకాల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.

# జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రుల మార్పు



హైదరాబాద్ :**జూన్12(జర్నలిస్ట్ వార్త):** జిల్లా ఇ న్‌ఛార్జ్‌లుగా ఉన్న పలువురు మంత్రులను మారుస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాకు దా మోదర్ రాజనరసింహ, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వరంగల్ జిల్లాకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్‌కు పొన్నం ప్రభాకర్, నిజామాబాద్‌కు ధనసరి అనసూయ సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వరరావు, ఆదిలాబాద్ జిల్లాకు జూ పల్లి కృష్ణారావును నియమించారు.అలాగే నూతనంగా మంత్రివర్గంలో స్థానం పొం దిన వివేక్ వెంకటస్వామిని మెదక్, అడ్లూ రి లక్ష్మణ్ కుమార్‌ని నల్గొండ, వాకిటి శ్రీహరిలను ఖమ్మం జిల్లాకు ఇన్‌ఛార్జ్ మం త్రులుగా నియమించారు. కాగా డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమా ర్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు ఏ జిల్లాలను అప్పగించలేదు.

# ఆర్థిక భద్రతలో సిఎలదే కీలక పాత్ర

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




హైదరాబాద్**జూన్12(జర్నలిస్ట్ వార్త):**:దేశ ఆర్థిక ఆరోగ్య భద్రతను చార్టెడ్ అకౌంట్లు సమర్థంగా నిర్వహిస్తు న్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చెప్పారు. జాతీయ స్థాయి సిఏ విద్యార్థుల సదస్సులో భాగంగా ముఖ్యోపన్యాసం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో భట్టి కీలక వ్యాఖ్యలు చేశారు. సిఏ అంటే కేవలం ఉద్యోగం మాత్రమే కాదు, ఇది జాతి నిర్మాణంలో భాగస్వామ్యం అన్నారు. మీ నిజాయితీయే మీ అత్యంత విలువైన ఆస్తి. -టెక్నాలజీ, ఆటోమేషన్ వేగంగా మారుతున్న ఈ యుగంలో నైతికతకు కట్టు-బడి ఉండే అవసరం మరింత పెరిగింది. మీరు చేసే ప్రతి పని నిజాయితీ, సమన్యాయం, బాధ్యతను ప్రతిబింబించాలని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. భవిష్యత్ తెలంగాణను ప్రపంచ పటంలో నిలపాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రభుత్వం అనేక మెగాపథకాలపై దృష్టిసారించినట్లు- భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా, హైదరాబాద్‌ను చార్టెడ్ అకౌంట్లకు ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పార్క్‌ల ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. తెలంగాణ ఈ రోజు దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ- పడుతోంది. రీజినల్ రింగ్ రోడ్, మూసీ రివైటలైజేషన్, ఫ్యూచర్ సిటీ- ప్రాజెక్టుల వంటి యోచనలతో తెలంగాణ అభివృద్ధిలో మైలురాళ్లుగా నిలుస్తోంది,' అని డిప్యూటీ- సీఎం వ్యాఖ్యానించారు. ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు భట్టి విక్రమార్క జ్ఞానాన్ని, నైతికతను రెండు చేతుల్లో పట్టు-కొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చార్టెడ్ అకౌంట్ల కృషి తెలంగాణ రైజింగ్ లో భాగస్వామ్యం కావాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్లేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

# తెలంగాణలో ఐఏఎస్‌ల బదిలీలు

హైదరాబాద్ :**జూన్12(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర పరిపాలన యంత్రాంగంలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల ద్వారా మొత్తం 36 మంది ఐఏఎస్ అధికారులకు కొత్త పోస్టింగ్‌లు కేటాయించారు. వీరిలో పలువురు ముఖ్య కార్యదర్శులు, వివిధ శాఖల అధిపతులు, జిల్లా కలెక్టర్లు ఉన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎన్. శ్రీధర్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఆయనకు గనులశాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించారు. లోకేశ్ కుమార్ రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శిగా, నవీన్ మిత్తల్ ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎస్సీ అభివృద్ధిశాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధప్రకాశ్ నియమితులయ్యారు. శశాంక్ గోయల్‌ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు.హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి నియమితులయ్యారు. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ స్పెషల్ సెక్రటరీ, ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజీ)గా రాజీవ్‌గాంధీ హనుమంతుకు బాధ్యతలు అప్పగించారు. సమాచారశాఖ కమిషన్ కార్యదర్శిగా భారతి లక్‌పతి నాయక్, ఆర్‌అండ్‌ఆర్ కమిషనర్‌గా కిల్లు శివకుమార్ నాయుడు నియమితులయ్యారు. సాధారణ పరిపాలన విభాగం సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఇ.నవీన్ నికోలస్‌ను ప్రభుత్వం నియమించింది.టి. వినయ్ కృష్ణారెడ్డి నిజామాబాద్ కలెక్టర్‌గా, సృజన మహిళాశిశుసంక్షేమశాఖ డైరెక్టర్‌గా (అదనపు బాధ్యతలు), ఎల్.శివశంకర్ వ్యవసాయ సహకార శాఖ సంయుక్త కార్యదర్శిగా (విపత్తు నిర్వహణ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు) నియమితులయ్యారు. సిద్దిపేట కలెక్టర్‌గా కె.హైమావతి, సింగరేణి డైరెక్టర్‌గా పి.గౌతమ్, ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ డైరెక్టర్‌గా వాసం వెంకటేశ్వర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు. మత్స్యశాఖ డైరెక్టర్‌గా కె.నిఖిల, పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్‌గా (ఎండీ) వల్లూరు క్రాంతి, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో)గా పి.ఉదయ్ కుమార్ నియమితులయ్యారు.

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) కార్యదర్శిగా ప్రియాంక ఆల, సంగారెడ్డి కలెక్టర్‌గా పి.ప్రావిణ్య, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి, ఖమ్మం కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి, హనుమకొండ కలెక్టర్‌గా స్నేహ శబరీష్, పౌరసరఫరాలశాఖ డైరెక్టర్‌గా ముజామిల్ ఖాన్ నియమితులయ్యారు.

## కాంగ్రెస్ చెప్పిన 'మార్పు' ఇదేనా?: హరీశ్ రావు

హైదరాబాద్ :**జూన్12(జర్నలిస్ట్ వార్త):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత కొంతకాలంగా పంచాయతీలకు నిధులు అందడం లేదని, దీంతో క్షేత్రస్థాయిలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన ఆరోపించారు.

గ్రామ పంచాయతీలకు గత 16 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు విడుదల కావడం లేదని హరీశ్ రావు విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను నడిపేందుకు కూడా డీజిల్ లేని దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో పంచాయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను ఉన్నతాధికారులకు అప్పగించేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం మారితే మార్పు వస్తుందని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని, అయితే ఇప్పుడు గ్రామాల్లో కనిపిస్తున్న ఈ దుస్థితేనా ఆ మార్పు? అని హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. "ఇది మార్పు కాదు, ఏమార్పు" అంటూ ఆయన తన పోస్టులో ఎద్దేవా చేశారు. గ్రామ స్వరాజ్యానికి నిధుల కేటాయింపులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలకు క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో మాత్రం గ్రామాలకు నిధుల కటకట ఏర్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ నిధుల కొరత వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుపాటు

# ఆరుగురు రైతులుమృతి

ఆదిలాబాద్:**జూన్12(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో వర్షాలు తీవ్ర విషాదాన్ని నింపాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల కారణంగా వివిధ ప్రాంతాల్లో పిడుగులు పడి ఆరుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది గాయపడ్డారు. పొలం పనుల్లో నిమగ్నమైన రైతులు పిడుగుపాటుకు గురికావడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది.గాదిగూడ మండలం పిప్పిరి గ్రామంలో మొక్కజొన్న విత్తనాలు వేస్తున్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ కూలీలతో కలిసి మొత్తం 14 మంది పొలంలో ఉండగా, ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం మొదలైంది. వర్షం నుంచి తలదాచుకునేందుకు సమీపంలోని ఒక తాత్కాలిక గుడిసెలోకి వారు వెళ్లారు.

అదే సమయంలో ఆ గుడిసెపై పిడుగు పడటంతో పెందూర్ మాదర్రావు (45), సంజన (22), మంగం భీంబాయి (40), సిడాం రాంబాయి (45) అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన మరో 10 మందిని వెంటనే సమీపంలోని ఝురి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అనంతరం మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. బేల మండలంలోనూ మరో ప్రమాదం సంభవించింది. మండలంలోని వేర్వేరు గ్రామాల్లో పిడుగుపాటుకు ఇద్దరు మహిళా రైతులు మృతి చెందారు. సాంగిడి గ్రామంలో పొలం పనుల్లో ఉన్న నందిని (30) అనే మహిళపై పిడుగు పడటంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అలాగే, సోన్కాస్‌లో పత్తి విత్తనాలు వేస్తున్న సునీత (35) కూడా పిడుగుపాటుకు గురై ప్రాణాలు విడిచింది. ఉదయం పొలం పనులకు వెళ్లిన వారు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.ఉట్నూర్ మండలం కుమ్మరితాండలోనూ పిడుగు భయాందోళనలు సృష్టించింది. వ్యవసాయ పనులు చేస్తున్న ముగ్గురు రైతులు, అటుగా వెళ్తున్న సుమారు 15 మంది బాటసారులు వర్షం రావడంతో సమీపంలోని పశువుల పాకలో తలదాచుకున్నారు. ఆ సమయంలో పాకపై పిడుగు పడటంతో కుమ్మరితాండకు చెందిన ఒకే కుటుంబ సభ్యులైన బోకన్ ధన్‌రాజ్ (27), నిర్మల (36), టోకన్ కృష్ణబాయి (30) గాయపడ్డారు. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తాంసీ మండలం బండలానాగాపూర్‌లోని రామాలయంపై కూడా పిడుగు పడింది. ఈ ఘటనలో ఆలయ గోపురం పైభాగం స్వల్పంగా ధ్వంసమైంది. అకాల వర్షాలు, పిడుగుపాట్ల ఘటనలతో జిల్లా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# కిష్టారం పిఏసిఎస్ అధ్యక్షులుగా తాటి ఈశ్వరి

**సత్తుపల్లి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** పిఏసిఎస్ కిష్టారం అధ్యక్షురాలిగా యాతాలకుంట గ్రామానికి చెందిన తాటి ఈశ్వరి ని గురువారంఎన్నుకోవడం జరిగింది. ఇంతకుముందు పిఏసిఎస్ చైర్మన్గా ఉన్న మామిళ్ళపల్లి కృష్ణయ్య మరణించడం జరిగింది . ప్రస్తుతం పిఏసిఎస్ కిష్టారం వైస్ చైర్మన్ గా ఉన్న తాటి ఈశ్వరి అధ్యక్షురాలుగా సొసైటీ డైరెక్టర్లు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందుగా మామిళ్ళపల్లి కృష్ణయ్య అకస్మిక మరణం కి సంతాపం తెలియజేశారు. తర్వాత సొసైటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా తాటి ఈశ్వరి నీ కిష్టారం పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరుకుల్ల అప్పారావు, జేష్ఠ అప్పారావు, పల్లె రామకృష్ణ, యాతాలకుంట మాజీ సర్పంచ్ తాటి మోహనరావు,మాజీ ఉపసర్పంచ్ వెచ్చ రాంప్రసాద్, సొసైటీ డైరెక్టర్ చింతాల లక్ష్మీనారాయణ, బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మిగతా డైరెక్టర్లు మరియు తమ్మిన రవి, తుర్స భాను, మరియు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు తోరణాలతో స్వాగతం పలికిన ఉపాధ్యాయులు

**కల్లూరు/జూన్12(జర్నలిస్ట్ వార్త):** నెలన్నరపాటు ఆటపాటలతో సంతోషంగా గడిపిన పిల్లలు బడిబాట పడుతున్న సందర్భంగా గురువారం విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయ లు కలిసి పచ్చటి మామిడి తోరణాలతో ప్రభుత్వం పాఠశాలని అలకరించారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్కారు బడుల్లో కార్పొరేట్, ప్రైవేట్కు దీటుగా సకల సౌకార్యాలు కల్పించింది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో పనులు పూర్తికాగా మరికొన్ని పాఠశాలల్లో త్వరలోనే ముగియనున్నాయి. మరోవైపు గత సంవత్సరం ఆంగ్ల మాధ్యమం అందుబాటులోకి రావడంతో సర్కారు స్కూళ్లకు విద్యార్థులు క్యూ కడుతున్నారు.



**తల్లిదండ్రులపై భారం తగ్గనుంది**

ఈ విద్యా సంవత్సరానికి 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు పుస్తకాలతోపాటు నోట్బుక్స్ కూడా ఇస్తామని సార్లు చెబుతున్నరు. ఈ నోట్బుక్స్తో తల్లిదండ్రులపై ఆర్థక భారం తగ్గనున్నది. ప్రభుత్వం ఉచితంగా నోటు పుస్తకాలు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేసేస్తున్న విద్యార్థులు.

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి**

ప్రభుత్వం, విద్యాశాఖ సూచించిన నిబంధనల ప్రకారం బడిబాటలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి. బడికి వచ్చిన ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలతోపాటు యూనిఫాం అందజేయాలి.

# ఘనంగా ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం

**నర్సంపేట/జూన్12(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ లో ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బాలబాలికలచే బాల కార్మికుల వ్యతిరేక ర్యాలీ ని నిర్వహించారు.

ఈ ర్యాలీ ని వన ప్రేమి, సామాజిక వేత్త గోకా రామస్వామి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొడెం కాంతారావు ఝండా ఊపి ప్రారంభించినారు. అనంతరం ర్యాలీ లో విద్యార్థులు బాల కార్మిక వ్యవస్థ ను నిర్మూలిద్దాం, బడి ఈడు పిల్లలు బడి లోనే ఉండాలి. పెద్దలు పని లో పిల్లలు బడి లో పనికెందుకు తొందర చదువుకో ముందర. బాల కార్మికులకు పని వద్దు బడే ముద్దు, బాల కార్మిక వ్యవస్థ దేశ ప్రగతి కి ఆటంకం, అందరూ చదవాలి అందరూ ఎదగాలి, బాల కార్మిక వ్యవస్థ ను వ్యతిరేకద్దాం అని నినాదాలు ఇస్తూ ర్యాలీ ని




కొనసాగించారు. ఈ సందర్భంగా సామాజిక వేత్త గోకా రామస్వామి మాట్లాడుచు బాల కార్మికులు లేని నూతన సమాజ నిర్మాణం కొరకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలువు నిచ్చారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు అందరం పాటు పడాలని కోరారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతారావు మాట్లాడుచు బాల కార్మికులుగా స్వేచ్ఛను కోల్పోయి, దోపిడీ కి గురవుతూ, భవితను నాశనం చేసుకుంటున్న చిన్నారులను సంరక్షించే బాధ్యత మనందరిదీ అని తెలియజేశారు.

స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలలను ఉద్దేశించి మాట్లాడుతు 18 సంవత్సరాలలోపు చిన్న పిల్లలతో బాలకార్మికులుగా పనులు చేయించడం బాల కార్మిక నిర్మూలన చట్టం,1986 ప్రకారం నేరం అని అలా పనులు చేయిస్తే చట్టపరమైన శిక్షలు, జరిమానాలు ఉంటాయని తెలిపారు.ఎక్కడైనా ఏ రంగంలో నైనా బాలకార్మికులుగా పిల్లలు పని చేస్తూ కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ -1098,పోలీస్ -100 టోల్ ఫ్రీ నంబర్స్ కి కాల్ చేసి సమాచారం అందించి రక్షణ పొందవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఛాయా సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్, స్వచ్ఛంధ వాలంటీర్ కాసుల వెంకటాచారి, ఉపాధ్యాయ సిబ్బంది శౌరీ అసంతీన, సుజాత, నిర్మల, స్వరూప, పద్మ, శ్రీలత, దివ్య,, మల్లయ్య, రాజేష్,పిఈటి స్వామి,బాలబాలికలు పాల్గొన్నారు.

# వైరా తాసిల్దార్ శ్రీనివాసరావు కి వినతి పత్రం ఇచ్చిన పోతురాజు భాగ్యమ్మ

**వైరా/జూన్12(జర్నలిస్ట్ వార్త):** వైరా తాసిల్దార్ శ్రీనివాసరావు కి గురువారం పోతురాజు భాగ్యమ్మ వినతి పత్రం అందజేశారు.తల్లాడ మండలం, కుర్నవల్లి గ్రామం పోతురాజు భాగ్యమ్మ భర్త కీర్తి శేషులు శ్రీరాములు, పోతురాజు భాగ్యమ్మ వైరా మండలం లింగన్నపేట గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 61 ఈ ఎకరం 20 కుంటలు భూమి తన కొడుకు తల్లికి తెలియకుండా వైరా తాసిల్దార్ కార్యాలయం నుండి తన భూమిని పోతురాజు వెంకటయ్య పాసుబుక్ చేయించుకున్నాడు భూమి నా స్వాధీనంలో ఉన్నది నాకు పాసుబుక్కు కావాలని భూభారతి సదస్సును నిర్వహించిన రెవెన్యూ అధికారులు లింగన్నపేట గ్రామంలో భాగ్యలక్ష్మి దరఖాస్తు చేయగా నా భూమిని నా పేరు మీద ఎక్కించమని కోరారు.



# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మీ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలి

## మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య

**నర్సంపేట/జూన్12(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మీ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలనిమండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య అన్నారు. గురువారం మండలంలోని మహేశ్వరం గ్రామంలో జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య,ప్రధానోపాధ్యాయులు స్వరూప ఆధ్వర్యంలో ప్రైమరీ సరితాబాయి మహేశ్వరం పాఠశాల నుండి 10 మంది విద్యార్థులను చేర్పించారు. ఎంఈవో సారయ్య చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్స్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే బాధ్యత అందరి మీద ఉందిని మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ విద్యా బోధన జరుగుతుందని. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రెండు



జతలు బట్టలు. మధ్యాహ్న భోజన సౌకర్యం, గ్రంథాలయం, సైన్స్ ల్యాబ్, ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం, ఒత్తిడి లేని నాణ్యమైన విద్య అందించబడుతుందని తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు. ప్రతి మూడవ శనివారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించ పడుతుంది వివరించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మీ ఆర్థిక భారాన్ని తగ్గించుకోండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల టీచర్స్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ




**కల్లూరు/జూన్12(జర్నలిస్ట్ వార్త):**ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ గురువారం పంపిణి చేశారు. సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాఘమయి దయానంద్ ఆదేశాల మేరకు మండల పరిధి చంద్రుపట్ల గ్రామంలో 32 మంది లబ్ధిదారులకు మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అందుకున్న ప్రతి పంచాయితీ కార్యదర్శి,హౌసింగ్ ఆఫీసర్ లు చెప్పినట్టు కొలతల ప్రకారం ప్రతి ఒక్కరూ వారి స్థలాలలో యుద్ధ ప్రాతిపదికన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా తమ సొంతింటి కలని నెరవేర్చుకోవాలని అన్నారు. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు కూడా రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు, కుక్కా యాలాద్రి,కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు,పలువురు నాయకులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**కొండిగట్ల గ్రామం లో ప్రభుత్వ పాఠశాల పునః ప్రారంభం కార్యక్రమం లో పాల్గొన్న.. ఎంఎల్ఏ మట్టా రాగమయి దయానంద్.**

**వెంసూర్/జూన్ 12(జర్నలిస్టు వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం వెంసూర్ మండలం కొండిగట్ల గ్రామం లో ప్రాథమిక పాఠశాల లో 2025-26 విద్యా సంవత్సరం పాఠశాల పునః ప్రారంభం కార్యక్రమం లో చిన్నారులకు యూనిఫామ్ , పాఠ్య పుస్తకాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందజేశారు. దేశ చరిత్ర లోనే ఎన్నడూ, ఎప్పుడు లేని విధంగా పాఠశాల ప్రారంభం రోజే ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల కు స్కూల్ యూనిఫామ్ లు, పాఠ్య పుస్తకాలు ఒకేసారి అందించిన ఘనత మన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర%శీ% లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు



అయ్యాక ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల కు, ప్రభుత్వ కాలేజీ లకు, విద్యకు, మధ్యాహ్న భోజనం కు పెద్ద పీట వేసిన ఘనతకాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.అనంతరం కొండిగట్ల స్కూల్ ప్రాంగణంలో వున్న నర్సరీ లో వున్న



మొక్కలను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాలల చిన్నారులు వారి తల్లిదండ్రులు, వేంసూరు మండలం, కొండిగట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి పట్టణ శివారు లో ఆర్టీసీ బస్ డీ కొని

## ఒకరు మృతి. మరొకరికి తీవ్ర గాయాలు

**సత్తుపల్లి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** ప్రైవేట్ ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరు మృతి మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన సత్తుపల్లి పట్టణ శివారులో గురువారం ఉదయం చోటు చేసుకుంది. బంధువులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మండలం పరిధిలోని రామ గోవిందపురం పంచాయతీ పరిధిలోని కొమురం భీం కాలనీకి చెందిన భూక్యా రాము (45) కాకా ఏసు బాబు,ఇద్దరు కలిసి సత్తుపల్లి నుంచి గంగారం వైపు వెళ్తున్నారు. మణుగూరు డిపోకు చెందిన ప్రైవేట్ ఆర్టీసీ బస్సు మణుగూరు టు ఏలూరు వైపుకు వెళ్తుండగా సత్తుపల్లి పట్టణ శివారు తమ్మిలేరు వంతెన సమీపంలో ఆర్టీసీ బస్ బైక్ పై వెళ్తున్న వారిని ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో బస్ ముందు భాగం బైక్ కు తగలడంతో బస్ వెనక టైర్ల కింద పడిన భూక్యా రాము (45) శరీర భాగాలు నుజ్జు నుజ్జు అవటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన కాకా ఏసుబాబు ను సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.మృతుడు భ్యూకా రాము ,భార్య ,నాలుగేళ్ల క్రితం చనిపోగా ఇద్దరు ఆడపిల్లలకు ఇంత కాలం పెద్ద దిక్కుగా నిలిచిన తండ్రి రాము రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఇద్దరు ఆడపిల్లలు అనాధలుగా మిగిలారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సంఘటనపై స్థానిక సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలి

## -50శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డీఈవో



**భూపాలపల్లి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్ట్ ల పిల్లలకు 50శాతం రాయితీ కల్పించాలని గురువారం టీ.ఎస్.జే.యూ.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్(ఎన్.యూ.జే.ఇండియా) రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ ల ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రాజేందర్ కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన డి.ఈ.ఓ రాజేందర్ జిల్లాలోని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలో జర్నలిస్టు పిల్లలకు 50శాతంఫీజు రాయితీ కల్పించేలా ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జర్నలిస్టుల ఆర్థిక సమస్యలు దృష్టిలో ఉంచుకొని ఫీజు రాయితీ కల్పించిందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ పక్షాన జిల్లా కలెక్టర్ కు,జిల్లా విద్యాశాఖ అధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీ.ఎస్.జే.యూ జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్,జిల్లా సంయుక్త కార్యదర్శులు కడపా క రవి,బొచ్చు భూపాల్,మీడియా ఇంచార్జ్ కారుకూరి సతీష్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు మారపాక చంద్రమౌళి,బొల్లపల్లి జగన్ తదితరులు వున్నారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు

## -మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి/జూన్12(జర్నలిస్ట్ వార్త):**ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని ఊకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా బిల్లా సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వల్లపు కుమార్, మాజీ వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి నయీమ్,గ్రామ పార్టీ అధ్యక్షులు బూడిద రవి,పాల శీను,డిజె శీను, రావుల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారెడ్డి కి నివాళులర్పించిన

# తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ/జూన్12(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం ముద్దునూరు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న రంగాపురం గ్రామంలో గురువారం యరమల రామ ముత్తారెడ్డి దశదిన కార్యక్రమం వారి స్వగృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , జక్కంపూడి కిషోర్ సీతారాం రెడ్డి, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూతం కృష్ణ అర్జున్ , భూక్య అంజయ్య, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన పెంచేందుకే రెవెన్యూ సదస్సులు

## - ఆర్డీవో రవి




**గణపురం/జూన్12(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతిపై రైతులకు అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి ఆర్డీవో రవి అన్నారు. గురువారం తహశీల్దార్ సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో గణపురం మండలంలోని మైలారం గ్రామంలో భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవి మాట్లాడుతూ... సాగు చేసుకునే ప్రతి రైతుకు భూ హక్కులు కల్పించి పట్టాలిస్తామన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.రెవెన్యూ సర్వీసులు సదస్సులో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పట్టాలు జారీ చేస్తామని వారు వివరించారు. రైతులు తమ భూ సమస్యలను రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు ఇవ్వాలని సూచించారు.

# మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

## -ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్



**నర్సంపేట/జూన్12(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్)లో తెలంగాణ ఉన్నత విద్య మండలి ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరం లో ప్రవేశాలు కల్పించే దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ) మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ రేపటి నుండి అనగా 13-06-2025 నుండి ప్రారంభమవుతుందని అలాగే రెండవ విడతలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని గురువారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు. దోస్త్ నమోదు ప్రక్రియలో విద్యార్థులకు ఏమైనా సాంకేతిక ఇబ్బందులు కలిగితే కళాశాలకు వచ్చి సహాయక కేంద్రంలో పరిష్కారం పొందగలరని, కళాశాల సహాయక కేంద్రంలో విద్యార్థులకు దోస్త్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేయబడుతుందని, డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీ కొరకు మూడవ విడతలో భాగంగా జూన్ 13వ తేదీ నుండి తేదినుండి రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుందని మరియు ప్రవేశాల ప్రక్రియకు చివరి తేదీ ఈ నెల 19వ నిర్ధారించడం జరిగింది .జూన్ 30 వ తేదీ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అవుతాయని తెలిపారు. విద్యార్థుల ఆధార్ కార్డు నెంబర్ వారి మొబైల్ నెంబర్ కు అనుసంధానం అయి ఉండాలి అని దోస్త్ రిజిస్ట్రేషన్ కొరకు పదవతరగతి మెమో,ఇంటర్ రెండవ సంవత్సరం హాల్ టికెట్ నెంబర్,కుల ధ్రువీకరణపత్రం,ఆదాయధ్రువీకరణపత్రం(01-04-2025తేదీతరవాత తీయబడింది) 3వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్లు,ఆధార్ కార్డు ,పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోస్త్ సమన్వయ కర్త డా.పూర్ణచందర్ తో పాటు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బైరి సత్యనారాయణ అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, అడ్మిషన్ ఇంచార్జ్ డాక్టర్ యం. సోమయ్య, తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకోవాలి

## -మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత



**వేలేరు/జూన్12(జర్నలిస్ట్ వార్త):**కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులురైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకునే అవకాశం వచ్చిందని వేలేరు మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత గురువారం వేలేరు మండలం లోని రైతులను ఉద్దేశించి ప్రకటన జారీ చేశారు.ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ నూతనంగా పట్టాదారు పాసు బుక్కు వచ్చినవారు రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవడానికి ఈక్రింది డాక్యుమెంట్లు:1. పట్టా పాస్ బుక్ జిరాక్స్.2. ఆధార్ కార్డు జిరాక్స్.3. బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్.4.అప్లికేషన్ ఫారంలను వేలేరు మండల వ్యవసాయ విస్తరణ అధికారులకు సమర్పించగలరు.ముఖ్య సూచనలు ఏమంటేగతంలో రైతు భరోసా వచ్చినవారు మళ్లీ రైతు భరోసా పథకానికి అప్లై చేయాల్సిన అవసరం లేదు వారి అకౌంట్లో యథాతథంగా రైతు భరోసా డబ్బులు జమ అవుతున్నాయి.

## ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయిన వారు

# త్వరగా ముగ్గు పోసుకోవాలి

## -ఎంపీడీవో శ్రీ మాలోతు శంకర్ నాయక్




**పర్వతగిరి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ అయిన వారు త్వరగా ముగ్గు పోసుకోవాలని ఎంపీడీవో శ్రీ మాలోతు శంకర్ నాయక్ అన్నారు. గురువారం పర్వతగిరి పట్టణ కేంద్రంతో పాటు దౌలత్ నగర్ గ్రామాల్లో ముగ్గు పోసుకున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శేషు, ఇంచార్జ్ కార్యదర్శి మాధవుడు, కారోబార్ మేడిశెట్టి కరుణాకర్, కంప్యూటర్ ఆపరేటర్ షబానా తదితరులు పాల్గొన్నారు.

# రాజీపడితే రాజమార్గం.

## ఎస్ఐ సురేష్



**వేలేరు/జూన్12(జర్నలిస్ట్ వార్త):**చిన్న చిన్న తగాదాలతో విలువైన జీవితాలను ఆగం చేసుకోకూడదని వేలేరు ఎస్ఐ ఎ సురేష్ వేలేరు మండల ప్రజలను ఉద్దేశించి గురువారం ఓప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా సురేష్ మాట్లాడుతూ జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ లో మీకు సంబంచిన పలురకాల కేసులను కోర్టు ద్వారా కాదు కేవలం రాజీ మార్గం ద్వారా మాత్రమే న్యాయం జరుగుతుందని వేలేరు మండల ప్రజలకు ఎస్ ఐ సురేష్ వినూత్నంగా సందేశాన్ని అందించారు ముఖ్యంగా వివిధ రకాల కేసులున్న కక్షిదారులు సామాజిక తగాదాలు, కుటుంబ వివాదాల విషయంలో కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని, డబ్బును వృథా చేయడమే కాకుండా జీవితాలను కూడా కోల్పోవలసి వస్తుంది కాబట్టి లోక్ అదాలత్ ద్వారా రాజీపడి శాశ్వత పరిష్కారాన్ని పరిష్కరించుకొని సమాజంలో హుందాగా జీవించాలని కోరారు.

## మహిళా అధ్యాపకుల కొరకు

# దరఖాస్తుల ఆహ్వానం

**పర్వతగిరి/జూన్12(జర్నలిస్ట్ వార్త):**
పర్వతగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎం ఎల్ టీ) గ్రూపు లో కాంట్రాక్టు పద్ధతిలో విద్యా బోధన చేయడానికి మహిళా అధ్యాపకులు దరఖాస్తు చేసుకోగలరని మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి గురువారం తెలిపారు. దరఖాస్తుదారులు ఈ క్రింది విద్యార్హతలు కలిగి ఉండవలెను.
ఎం ఏ ఇంగ్లీష్ విత్ బిఈడి, ఎండి పాథాలజీ/ బీఫార్మసీ/ ఎమ్మెస్సి జెనెటిక్స్/ ఎంబిబిఎస్/ బిహెచ్ఎంఎస్/ పిజిడి క్లినికల్ఏ బయో కెమిస్ట్రీఅభ్యర్థులు దరఖాస్తులను పాఠశాలకి నేరుగా వచ్చి డేట్ 13/6/2025 నుండి 17/06/2025 లోపు దరఖాస్తు చేసుకోగలరు.

# గౌడ సంఘం భూమి గంయాబ్




## హరితహారం కింద లక్షలు వెచ్చించి ఈత ఖర్జూర తాటివనాలను నాటారు

## ఆదమరిచిన అధికారులు -అందిన కాడికి దోచుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు






**పర్వతగిరి/జూన్12(జర్నలిస్ట్ వార్త):**
కల్లెడ గ్రామానికి చెందిన గౌడ సంఘం భూమి నాలుగు ఎకరాల ఒక గుంట మాయం అయినట్లు గ్రామంలో చర్చ మొదలైంది. గీత కార్మిక సహకార సంఘం కల్లెడ" పేరు సర్వేనెంబర్:529/ల్/6 లో మూడిఎకరాల ఒక గుంట పట్టాదారుడుగా సర్వేనెంబర్ 534/1/2 లో ఒక ఎకరం సాదబై నామ ఉండడం తో గత ప్రభుత్వం మొత్తం నాలుగు ఎకరాలలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,వరంగల్ జిల్లా గత కలెక్టర్ ప్రశాంత్ జి పటేల్ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ డీఈ సురేష్. పర్వతగిరి మాజీ ఎమ్మార్వో సత్యనారాయణ,పర్వతగిరి గత ఎంపీడీవో శంకరయ్య అప్పటి స్థానిక ఎంపీపీ రంగు రజిత, వైస్ఎంపీపీ మాజీ సర్పంచ్ చినపాక శ్రీనివాస్ లతో కలిసి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ నియోజకవర్గ స్థాయి అధికారులు అప్పటి గౌడ సంఘం అధ్యక్షులు వడ్లకొండ మల్లయ్య ఆధ్వర్యంలో ఈత చెట్లు, ఖర్జూర చెట్లు, తాటి వనాలు పెద్ద ఎత్తున ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సారధ్యంలో లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలను నాటారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఎక్సైజ్ అధికారులు వాటిని మరిచారు. ఇదే అదునుగా భావించిన వారు నాటిన మొక్కలను తొలగించి హద్దులు పెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మారు.అదే తరహాలో2010లో అప్పటి ప్రభుత్వం ఎల్పీఎస్ కింద భూమిలేని నిరుపేద దళిత మహిళలకు 22 ఎకరాలు ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేసింది. ఇట్టి భూమిలోనే సుమారు నాలుగు ఎకరాలు నకిలీ దస్తావేజులు సృష్టించి అదే రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూదందా కొనసాగించారని ఓ మహిళ పేరుమీదకి పట్టా చేయించుకుని అట్టి భూమిని స్థానికులకు విక్రయించారని గ్రామానికి చెందిన ఎస్సీలు మహిళలు తక్కల్లపల్లి చంద్రమ్మ,దాసరి రేణుక, తక్కలపల్లి కొమరమ్మ మరియు నక్క లక్ష్మణ్, తక్కలపల్లి రాజు, పసుల రవి, , నక్కరాజు, చినపాక బాబు, నక్క రాములు, వీరస్వామి, వెంకటయ్య తదితరులు భూభారతి కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటస్వామికి వినతిపత్రం అందించారు. విచారణ నిర్వహించి సదరు భూమిని తిరిగి ఎస్సి నిరుపేద మహిళలకు అప్పగించాలని తహసిల్దార్ ను వారు కోరారు. అలాగే స్థానిక గౌడ సంఘానికి చెందిన భూమిని కూడా తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని గౌడ సంఘానికి అప్పగించాలని స్థానికులు కోరుతున్నారు.

# పంట మార్పిడి పాటించండి -నేల ఆరోగ్యాన్ని కాపాడండి

**పర్వతగిరి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం లోని కల్లెడ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్. సి.హెచ్. రాములు. డాక్టర్. పి. ప్రశాంత్,మండల వ్యవసాయ అధికారి టీ.వి.ఆర్.ఆర్. ప్రశాంత్ మాట్లాడుతూ
ప్రధానంగా తక్కువ యూరియా వాడకం మీద అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం అంటే ఉదాహరణకు వరి పంటలో కేవలం 100 కిలోలు యూరియా 50 కిలోల డిఏపి, 25 కిలోల పోటాష్ వాడుకోవాలని సూచించారు. తద్వారా సాగు ఖర్చును తగ్గించుకొని నేల, నీరు, వాతావరణ కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు అని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వాడుకోవాలి అంటే ఎరువులు, గడ్డి మందులు, పురుగుమందులు, తెగులు మందులు, సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తద్వారా నేల నీరు, వాతావరణ కాలుష్యమును తగ్గించుకోవచ్చు అని సూచించారు. రైతులు



ఎరువులు, విత్తనాలు పురుగుమందులు, తెగులు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పక కొనుగోలు రసీదును తీసుకోవాలని తద్వారా పంటలకు ఏ సమయంలో అయినా నష్టం వాటిలినప్పుడు నష్టపరిహారాన్ని ఆ కంపెనీ నుంచి పొందడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు. అదేవిధంగా సాగునీటిని ఆదా చేయడం ద్వారా నీటి నిలువలను కాపాడాలని తద్వారా రాబోయే తరాలకు మంచి నీటి వనరులను మంచి చెరువులను మంచి నీటి సదుపాయాన్ని అవసరాలు నెరవేరే విధంగా ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా పంట మార్పిడి అవసరం గురించి తెలియజేశారు. వరికి ముందు పచ్చి రొట్ట పంటలు వేసుకోవడం వరి తర్వాత పెసర్లు, బబ్బెర్లు,మినుములు గాని వేసుకోవడం ద్వారా పప్పు దినుసులు అవసరాలు నెరవేరుతుందన్నారు. ఈ పంటలను నేలలో కలియ దున్నడం ద్వారా నేలా ఆరోగ్యం మెరుగవుతుంది తద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా చెట్లను పెంచడం వలన వాతావరణ, నేల మరియు నీటి కాలుష్యాన్ని తగ్గించుకొని సుస్థిర ఆదాయాన్ని పొందడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బి. చందులల్ , వ్యవసాయ విద్యార్థులు సంజీవని, గౌతమ రైతులు పాల్గొన్నారు.

## సామూహిక అక్షరబ్యాసం కార్యక్రమం లో పాల్గొన్న
# ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణం లో అమ్మ మాట- అంగన్వాడీ బాట ప్రారంభ కార్యక్రమం లో గురువారం ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద పాల్గొని విద్యార్థుల కు సామూహిక అక్షరబ్యాసం చేపించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫాంలు, పలక బలపములు అందజేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు మరియు
గర్భిణీలకు,బాలింతలకు నాణ్యత గల పోషక ఆహారం, చిన్నారులకు అంగన్వాడీ టీచర్ల ద్వారా ఆటపాటలతో పాటు ఆహ్లాదకరమైన మంచి చదువు అందిస్తున్నమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్యులు బట్టి , తుమ్మల , పొంగులేటి, రాష్ట్ర మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలిపారు. చిన్నారులు అమ్మ ఒడి తరువాత వారిలాలనా పాలనా చూసుకునేది అంగన్వాడీ టీచర్లు, ఆయాలదే నాని గుర్తు చేశారు.అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు ఆహ్లాదకరమైన ఆటలతోపాటు, అమ్మ ఒడిలాంటి కమ్మని ప్రేమని అందిస్తూన్న ఐ సి డి ఎస్ సి డి పి ఓ లు, సూపర్వైజర్లు,అంగన్వాడి సిబందికి ధన్యవాదాలు





తెలిపారు.సుమారు 20 మంది చిన్నారులకు జలగం నగర్ అంగన్వాడి కేంద్రంలో స్వయంగా అక్షరాభ్యాసం చేసి చిన్నారులకు అక్షింతలు వేసి, బొట్టు పెట్టి వారి చదువు భవిష్యత్తు మంచిగా ఉండాలని మనస్ఫూర్తిగా దీవించారు. ఈ కార్యక్రమం లో
సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఐ సి డి ఎస్ సిడిపిఒ, సూపర్వైజర్లు, సత్తుపల్లి పట్టణ అంగన్వాడీ టీచర్లు, అంగన్వాడి ఆయాలు మరియు సత్తుపల్లి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు..

# మంత్రి పొంగులేటి హయంలో పాలేరు అన్నివిధాలా అభివృద్ధి.

### - తిరుమలాయపాలెం మండల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి

### - 137మందికి సుమారు రూ.45 లక్షలు విలువ చేసే చెక్కుల పంపిణీ

**పాలేరు/జూన్12(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హయంలో పాలేరు అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. 137 మందికి సుమారు రూ. 45లక్షలు విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరిచేర్చిందని పేర్కొన్నారు. అలాగే మంత్రి పొంగులేటి కూడా పాలేరు నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారన్నారు. విద్య, వైద్యం, రోడ్లు, విద్యుత్, తాగునీరు, సాగునీరు ఇలా వేటికి



ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడంలో ముందున్నారని తెలిపారు. తిరుమలాయపాలెం మండలానికి 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఐటీఐ కళాశాల కూడా మంజూరైందని పేర్కొన్నారు. త్వరలోనే వీటి నిర్మాణం పూర్తిఅయ్యి మండల ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, రామసహాయం అరవింద్ రెడ్డి, జడల నగేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాం రెడ్డి, తాటికొండ కిరణ్, లింగన్న, తవడబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు అన్ని వసతులతో ప్రారంభం

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వర్ధన్నపేట/జూన్12(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలలు అన్ని వసతులతో ప్రారంభంచేయడం జరిగిందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం జయశంకర్ బడిబాట కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద భాగంగా వర్ధన్నపేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్యాబర్తిలో నిర్వహించిన పేరెంట్ టీచర్ కమిటీ మీటింగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చే ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభోత్సవం మొదటి రోజైనా కారణంగా పిల్లలకు యూనిఫామ్స్ బుక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న సంఖ్య కంటే మరిత ఎక్కువ సంఖ్యలో అడ్మిషన్లు తీసుకు వచ్చుటకు చేసిన కృషికి జిల్లా కలెక్టర్ అధికారులను సిబ్బందిని అభినందించారు.పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో పాటు పోస్ట్ కి ఆహారము న్యూట్రిషన్ హెల్త్ కేరింగ్ అంశాల పైన ప్రభుత్వ శ్రద్ధ తీసుకుంటుందని ప్రభుత్వ పాఠశాలు ప్రైవేటు దీటుగా పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.గత సంవత్సరం టెన్త్ క్లాస్ లో



100శాంతం రిజల్ట్స్ తీసుకొచ్చినందుకు అభినందిస్తూ ఈ సంవత్సరంలో కూడా పిల్లలకి చదువుతోపాటు స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ స్కూలు ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ వర్ధన్నపేట తాసిల్దార్ విద్యాసాగర్ ఎంఈఓ శ్రీధర్ ఎంపీడీవో వర్ధన్నపేట ఎంపీడీవో అరుంధతి తో పాటు ల్యాబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారి స్టాఫ్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# మున్సిపల్ పరిశుభ్రంగా ఉండాలి

### నోడల్ అధికారి చామర్తి అన్నపూర్ణ సూపర్ డెంట్ ఆఫ్ ఇంజనీర్





**వర్ధన్నపేట/జూన్12(జర్నలిస్ట్ వార్త):** మున్సిపల్ పరిశుభ్రంగా ఉండాలని నోడల్ అధికారి చామర్తి అన్నపూర్ణ సూపర్ డెంట్ ఆఫ్ ఇంజనీర్ అన్నారు. గురువారం వర్ధన్నపేట పురపాలక సంఘం నందు 100 రోజుల ప్రణాళికలో భాగంగా 11 రోజు కార్యక్రమంలో సైడ్ కాలువలను శుభ్రం చేయడం, కొత్త ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడం,ఎస్ హెచ్ జీ మెంబెర్స్ సమావేశం, వార్డు అధికారులతో సమావేశం సంబంధించిన పనులను పరిశిలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఇ. సుధీర్ కుమార్,మున్సిపల్ రెవెన్యూ అధికారి శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్ స్పెటర్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే భూ భారతి లక్ష్యం

**రాయపర్తి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** భూ సమస్యల పరిష్కారమే భూ భారతి లక్ష్యం అని తహసిల్దార్ శ్రీనివాస్, నయబ్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని జగన్నాథపల్లి, సన్నూరు గ్రామాలలో భూ భారతి అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు భూమి సంబంధిత సమస్యల పరిష్కారం కోసం భూ భారతి తో దరఖాస్తు




చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమారి,ఆర్ ఐ చంద్రమోహన్, ఏఆర్ఐ సంధ్యరాణి,సర్వేయర్ వీరాస్వామి,పంచాయితీ కార్యదర్శులు పద్మనాభ స్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడి పద్ధతి తోనే అధిక దిగుబడులు



**రాయపర్తి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** పంట మార్పిడి పద్ధతితో రైతులు అధిక దిగుబడిని పొందవచ్చు అని అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓం ప్రకాష్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా వాడకాన్ని తగ్గించి సాగు ఖర్చును తగ్గించుకొని నేల, నీరు, వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు.రైతులు ఎరువులు, విత్తనాలు పురుగుమందులు,తెగులు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పక కొనుగోలు రసీదును తీసుకోవాలని,తద్వారా పంటలకు ఏ సమయంలో అయినా నష్టం వాటిలినప్పుడు నష్టపరిహారాన్ని ఆ కంపెనీ నుంచి పొందడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందనీ అన్నారు. సాగునీటిని ఆదా చేయడం ద్వారా నీటి నిలువలను కాపాడాలని తద్వార రాబోయే తరాలకు మంచి నీటి వనరులను అందించిన వారం అవుతానని అన్నారు. వరికి ముందు పచ్చి రొట్ట పంటలు వేసుకోవడం వరి తర్వాత పెసర్లు, బబ్బెర్లు,మినుములు వేసుకోవడం ద్వారా పప్పు దినుసులు అవసరాలు తీరుతాయని అన్నారు.ఈ పంటలను నేలలో కలియ దున్నడం ద్వారా నేలా ఆరోగ్యం మెరుగవుతుంది తద్వారా సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు అని తెలియజేశారు.చెట్లను పెంచడం వలన వాతావరణ, నేల, నీటి కాలుష్యాన్ని తగ్గించుకొని సుస్థిర ఆదాయాన్ని పొందడమే కాకుండా మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉండడానికి అవకాశం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ మాధవి,మండల వ్యవసాయ అధికారి జి.వీరభద్రం,ప్యాక్స్ ఛైర్మెన్ రామచంద్ర రెడ్డి,వ్యవసాయ విస్తరణాధికారులు రాజేష్, క్రాంతికుమార్, కావ్య,సాయి, మనస్విని,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ చేయూత



**రాయపర్తి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు జలగం నర్సయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా గురువారం బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి పరామర్శించి,ఫౌండేషన్ ఛైర్మెన్ బి ఆర్ ఎస్ నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన 50 కేజీల బియ్యం,నిత్యవసరాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,గజావెల్లి ప్రసాద్, ఆశ్రఫ్ పాషా,చందు రాము,మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు దొమ్మటి సుభాష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటికాయల భాస్కర్,ఉపాధ్యక్షులు దొమ్మటి రమేష్,కందికట్ల యాకూబ్, కందికట్ల రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కేబుల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

**పర్వతగిరి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** కేబుల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని గురువారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కేబుల్ ఆపరేటర్ల వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నాగరాజుకు వినతిపత్రం అందించారు.

## తల్లిదండ్రులను కొడుకులు చూడకుంటే చట్టపరమైన చర్యలు

### - ఎస్సై వెంకటకృష్ణ

**తల్లాడ/జూన్12(జర్నలిస్ట్ వార్త):** కనీ, పెంచిన తల్లిదండ్రులను కొడుకులు చూడకుండా, పట్టించుకోకుండా వదిలేస్తే కొడుకులు పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ హెచ్చరించారు. తల్లాడ నారాయణపురం గ్రామానికి చెందిన చల్లా తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కొడుకు చల్లా అశోక్ అలియాస్ తంబి పై గురువారం తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే కేసు నమోదు చేయడమే కాకుండా వారి ఆస్తులు కొడుకులు చెందకుండా చట్టాలున్నాయన్నారు. ఒకవేళ తల్లిదండ్రులు కొడుకులకు ఆస్తులు పంచి ఉంటే అట్టి ఆస్తులు తిరిగి తల్లిదండ్రులకు అప్పగించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తల్లాడ మండలంలో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

# మోగిన బడిగంటలు

### ముగిసిన వేసవి సెలవులు -తెరుచుకున్న స్కూళ్లు



హైదరాబాద్,**జూన్12(జర్నలిస్ట్ వార్త):** ): బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

# అహ్మదాబాద్ విమాన దుర్ఘటన

### ఎపి ప్రభుత్వ విజయోత్సవ సభ నేటికి వాయిదా

అమరావతి,**జూన్12(జర్నలిస్ట్ వార్త):** అహ్మదాబాద్ విమాన ప్రమాదం నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా నిర్వహించ తలపెట్టిన విజయోత్సవ సభను శుక్రవారానికి వాయిదా వేసింది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా సభను వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. మరోవైపు అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాం÷-రతిని వ్యక్తం చేశారు. విమాన ప్రమాదంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. ఘోర దుర్ఘటన నేపథ్యంలో ప్రభుత్వం గురువారం సాయంత్రం తలపెట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. కాగా.. అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాద సమయంలో విమానంలో ప్రయాణికులు, సిబ్బంది కలిసి మొత్తం 242 మంది ఉన్నారు. ఈ ప్రమాదంలో మొత్తం 242 మంది మరణించారు. ప్రస్తుతం ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక ఈ విమానంలో ప్రయాణిస్తున్న గుజరాత్ మాజీ సీఎం విజయ్ రుపానీ కూడా మరణించారు.

## కందిపప్పు సేకరణ గడువు 15 రోజులు పొడిగింపు



అమరావతి**జూన్12(జర్నలిస్ట్ వార్త):** :రాష్ట్ర రైతులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. కందిపప్పు సేకరణ గడువును పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. కందిపప్పు సేకరణను మరో 15 రోజులకు పొడిగింపుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుపుతూ.. ఈ నిర్ణయంలో త్వరితగతిన సహకరించి రైతులకు ఎంతో ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ జెండా పండుగ ఘనంగా నిర్వహించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ





**చౌటుప్పల్/జూన్12(జర్నలిస్ట్ వార్త):** జూలై 7న గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ జెండా పండుగ ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ నారాయణపురం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం చౌటుప్పల్ మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ యందు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అధ్యక్షత నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి ఘనంగా నిర్వహించాలంటే మాదిగ పల్లెలో సంస్థాగత నిర్మాణం జరగాలి సంస్థ గత నిర్మాణం జరగాలంటే నాయకులు గ్రామాలలో గ్రామ కమిటీలు వేసి మాదిగ ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. గ్రామాల్లో నూతన కమిటీల ద్వారా నూతన జండా గద్దె నిర్మాణం చేపట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరై నా మహేందర్ మాదిగను చౌటుప్పల్ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎం జి ఎఫ్ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు బొడ్డ శ్రావణ మాదిగ మాదిగ జర్నలిజం ఫోరం జిల్లా అధ్యక్షులు ఉదర శ్యామ్ మాదిగ మాజీ సర్పంచ్ అస్మాస్పేట కృష్ణయ్య మాదిగ ఆరుట్ల లింగస్వామి మాదిగ ఎర్ర గౌతం మాదిగ చింత సాయిలు మాదిగ ఊదరి నరసింహా మాదిగ తదితరులు పాల్గొన్నారు

# పిల్లలు పనిలో కాదు బడిలో ఉండాలి

### సీనియర్ సివిల్ జడ్జి,న్యాయసేవాధికార సంస్థ - ఏ. నాగరాజు




**భూపాలపల్లి/జూన్12(జర్నలిస్ట్ వార్త):** చిన్నపిల్లలు ఉండాల్సింది బడిలో కానీ పనిలో కాదని సీనియర్ సివిల్ జడ్జి,న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. చిన్న పిల్లలు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఐక్య రాజ్య సమితి తీసుకున్నటువంటి ఈ నిర్ణయంతో యావత్తు ప్రపంచం బాల కార్మిక నిర్మూలన కోసం కదులుతుందని తెలిపారు. బాలకార్మిక నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరు కలిసికట్టుగా నడవాలని వారు అన్నారు. పాఠశాల ఆవరణంలో జడ్జి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్ గారు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీమతి జి. అఖిల గారు, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు గారు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీమతి కే. అక్షయ గారు, సీనియర్ న్యాయవాదులు పగడాల ఆనందరావు గారు, ఎం.డి. రఫీక్ గారు, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న గారు, సరోత్తం రెడ్డి గారు, శ్రీనివాస్ గారు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలు పాఠశాలలో ఉండాలి

### -జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్



**చిట్యాల/జూన్12(జర్నలిస్ట్ వార్త):** బడి ఈడు పిల్లలు పాఠశాలలో ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ అన్నారు.భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నైన్ పాకలో బడిబాటలో భాగంగా గురువారం నూతన విద్యా సంవత్సర ప్రారంభ దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఊర్మిళ అధ్యక్షతన పండగ వాతావరణం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ మనం నిగ్రహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ఏదైనా వినగలిగి నిలబడ గలిగే సామర్థ్యమే విద్య అని విద్య యొక్క ఆవశ్యకత గురించి తెలియజేస్తూ ప్రతి ఒక్కరు బడి ఈడు పిల్లలు పాఠశాలలో విధిగా చేర్పించే బాధ్యతను ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వహించాలని వారికి గుణాత్మకమైన విద్యను అందించి విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడే విధంగా కృషి చేయాల్సిందిగా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలతో వారు స్వాగతం పలికారు. విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు అందజేశారు ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతి గదులలో ఎల్ఈడి టీవీలను ప్రారంభోత్సవం చేశారు ఈ విద్యా సంవత్సరం నుంచి సాంకేతికతతో కూడిన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాల్సిందిగా వారు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ద్వారా విద్యా బోధన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగముతో జరుగుతున్నదని, ఉచితంగా ప్రతి విద్యార్థులకు ఉన్నత విద్యార్హతతో కూడిన సుశిక్షితులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేస్తూ, ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు రుచికరమైన నాణ్యమైన మధ్యాహ్న భోజనము అల్పాహారము అందజేస్తున్నామని, ఆటల వలన విద్యార్థి శరీర ధారుఢ్యం పెంపొందించి మానసికంగా ఉల్లాసవంతుడవుతాడని అట్టి విద్యను కూడా అందిస్తున్నామని, వీటిని పూర్తిగా సద్వినియోగం చేసుకొంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమన్వయకర్త సామల రమేష్, ప్లానింగ్ కోఆర్డినేటర్ దుప్పటి రాజగోపాల్, మండల విద్యాశాఖ అధికారి కొడపాక రఘుపతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్లు విద్యావంతులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయుల కృషి చేయాలి

### - ఎంపీడీవో అనిల్ కుమార్






**ధర్మసాగర్/జూన్12(జర్నలిస్ట్ వార్త):**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలని హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ అన్నారు గురువారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభ దినోత్సవ స్వాగత సంబరాన్ని అభినందించిన విద్యాశాఖ అధికారులు .అత్యంత ప్రతిభావంతంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో, పాఠశాల ప్రారంభ రోజు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల మండల పరిషత్ బాలుర ,బాలికల పాఠశాలలను మండల పరిషత్ ధర్మసాగర్ అభివృద్ధి అధికారి అనిల్ కుమార్ ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ తనిఖీ చేయగా అత్యంత ప్రతిభావంతంగా పాఠశాలలను విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వాగతం పలికిన తీరు అధికారులు అభినందించారు ఎంపీడీవో ఎంఈఓ ల చేతుల మీదుగా టెక్స్ట్ బుక్స్ ,నోట్ బుక్స్ యూనిఫాంలు విద్యార్థులకు అందజేశారు . పాఠశాలలో జరిగిన వినూతల స్వాగతం కార్యక్రమాలను విద్య శాఖ కార్యదర్శి యోగితా రానా అభినందించినట్లు మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ తెలియజేశారు